సామ్రాజ్యవాదం

1. మార్కు ప్రశ్నలు

1. క్రూసేడులు అంటే ఏమిటి?

జ।। క్రైస్తవులకు, మహామ్మదీయులకు మధ్య జరిగిన మతయుద్ధాలని క్రూసేడులు అంటారు.

2. శ్వేత జాతి భాద్యత అంటే ఏమిటి?

జ।। వెనుకబడ్డ ప్రజలకు నాగరికత నేర్పడం శ్వేతజాతీయుల భాద్యత.

3. సామ్రాజ్యవాదానికి రెండు ముఖ్య కారణాలు తెల్పండి?

జ।। 1. ముడిపదార్ధాల కోసం అన్వేషణ 2. మార్కెట్లకోసం అన్వేషణ

4. సామ్రాజ్యవాదం అంటే ఏమిటి?

జ।। వలసరాజ్య విస్తరణలో యూరప్ దేశాల్లో ఏర్పడిన శ్రత్రుత్వాన్నే 'సామ్రాజ్యవాదం' అంటారు.

5. 'అపార్థీడ్' అంటే ఏమిటి?

జ।। ఆఫ్రికాలో అనుసరించిన జాతి వివక్షా విధానం.

6. 'బోయెర్స్' అంటే ఎవరు?

జ।। దక్షిణాఫ్రికాలో స్థిరపడ్డ వారిని 'బోయెర్స్' అంటారు.

7. 'జాట్ లాండర్స్' అంటే ఎవరు?

జ।। 1881 తరువాత ట్రాన్స్‌వాల్‌కు వచ్చి స్థిరపడిన 'ఆంగ్లేయులను' జాట్ లాండర్స్ అని పిలుస్తారు.

2. మార్కుల ప్రశ్నలు

1. సామ్రాజ్యవాదం అంటే ఏమిటి?

జ।। – ఇతర దేశాల్లో వలసలు స్థాపించుకొని తమ రాజ్యాధికారాన్ని విస్తృత పరచుకోవడమే సామ్రాజ్యవాదం.

– బ్రిటన్, ఫ్రాన్స్, హాలెండ్, పోర్చుగల్ లాంటి దేశాలు తమ మాతృదేశాలకు కావలసిన ముడిపదార్ధాల సరఫరా కోసం తమ ఫ్యాక్టరీల్లో తయారైన వస్తువులని అమ్ముకోవడానికి పోటీపడ్డాయి. శతృత్వాన్ని పెంచుకున్నాయి. ఈ విధమైన శతృత్వాన్ని సామ్రాజ్యవాదంగా పేర్కొంటారు.

2. సామ్రాజ్యవాదం తలెత్తడానికి కారణాలు ఏవి?

జ।। ఇతర దేశాల్లో వలసలు స్థాపించుకొని తమ రాజ్యాధికారాన్ని విస్తృత పరచుకోవడమే సామ్రాజ్యవాదం.

సామ్రాజ్యవాదానికి కారణాలు:

1. ముడిపదార్థాల అన్వేషణ 2. నూతన మార్కెట్లు 3. రాజకీయ కారణాలు
4. జాతిగౌరవం 5. క్రైస్తవమత ప్రచారం.

3. నల్లమందు యుద్ధాల గురించి రాయండి?

జ।। – భారతదేశంలోని బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ చైనాకు నల్లమందును దొంగరవాణా చేసి విపరీత మైన లాభాలను అర్జించేది. ఈ చర్యల్ని గమనించిన చైనా ప్రభుత్వం నల్లమందు రవాణాని నిషేధించింది.

– దీని ఫలితంగా చైనా, ఇంగ్లండుల మధ్య 1839–42 లో, 1857–58లో రెండు యుద్ధాలు జరిగాయి. వీటిని నల్లమందు యుద్ధాలు అంటారు.

– ఈ యుద్ధాల్లో చైనా ఓడిపోవడంతో తమ దేశంలోకి నల్లమందు వ్యాపారాన్ని అనుమతించ వలసి వచ్చింది.

4. యూరోపియన్‌లను ఆకర్షించిన ఇండోనేషియా వనరులు ఏవి?

జ।। – ప్రస్తుతం ఇండోనేషియాగా పేరొందిన ఈ దేశం పూర్వం సుమత్రా, జావా, బాలి, బొర్నియో మొ।।గు దీవుల సముదాయం.

– ఇండోనేషియాలో పంచదార, కాఫీ, రబ్బరు, రోప్‌ఫైబర్, క్వయినా, పామోలివ్ నూనె, బాక్సైట్, తగరం, చమురు పుష్కలంగా లభిస్తాయి.

– ఇవేకాక ఈ ప్రాంతం సుగంధ ద్రవ్యాలకు ప్రసిద్ధి, ఈ వనరులు యూరోపియన్లను ఆకర్షించాయి.

4. మార్కుల ప్రశ్నలు

1. సామ్రాజ్యవాద రూపాలు, పద్ధతులు తెల్పండి?

జ।। సామ్రాజ్యవాద రూపాలు:

– ఆర్థిక దోపిడీ: బలమైన సైనిక శక్తి ఉన్న ఐరోపాదేశాలు బలవంతంగా ఆఫ్రికా, ఆసియా దేశాల్లోని బలహీన దేశాలను ఆక్రమించి వాటి సహజ వనరుల్ని, ముడిపదార్థాలని దోచుకున్నాయి.

– ఆదర్శధోరణి: వలసరాజ్యాలు వెనుకబడి ఉన్నాయని అక్కడ అభివృద్ధి కార్యక్రమాలని అమలుపరచటం.

– సాంస్కృతిక పర ఆధిక్యత: ఐరోపా దేశాలు సాంస్కృతిక పరంగా అభివృద్ధి చెందాయి. అవి తమ నాగరికతను, క్రైస్తవ మతాన్ని, ఆచార వ్యవహారాలని, ఆధునీకరణను వలస రాజ్యాల్లో ప్రవేశ

పెట్టాయి. ఇది సామ్రాజ్యవాదానికి మరో రూపం.

సామ్రాజ్యవాద పద్ధతులు:

1. శాంతియుతంగా సామ్రాజ్య విస్తరణ చేయడం
2. సైనిక శక్తిని ఉపయోగించి వలసలు స్థాపించి సామ్రాజ్యాలను విస్తరింపచేసుకోవడం.
3. ఆర్థిక పరమైన ఆశలు చూపడం, లంచం ఇవ్వడం.
4. పెద్ద రాజ్యాలు కృత్రిమ సంధుల ద్వారా ,ఒండంబడిక ద్వారా వలసలను ఏర్పాటు చేసుకోవడం, దౌత్యపర విధానాల ద్వారా వలసలని ఏర్పాటు చేయడం సామ్రాజ్య వాద పద్ధతుల్లోని అంశాలు.

బహూళైచ్ఛిక ప్రశ్నలు

1. సామ్రాజ్యవాదానికి ముఖ్యమైన ఆధారం

ఎ) ఇంగ్లాండు విప్లవం బి) ఫ్రెంచి విప్లవం సి) జర్మనీ ఏకీకరణ డి పారిశ్రామిక విప్లవం

2. చీకటి ఖండంగా పిలిచేది.

ఎ) ఆఫ్రికా బి) ఇంగ్లాండు సి) ఆసియా డి) ఐరోపా

3. కాంగోను ఆవిష్కరించినది

ఎ) లియోపాల్డ్–II బి) లివింగ్ స్టన్ సి) కొలంబస్ డి) కామెరూన్

4. వలసల ఏర్పాటులో అగ్రగామి

ఎ) ఇంగ్లాండ్ బి) అమెరికా సి) ఫ్రాన్స్ డి) జర్మనీ

5. 1840లో ఆఫ్రికాను అన్వేషించిన మొదటి వ్యక్తి

ఎ) లివింగ్ స్టన్ బి) కామెరూన్ సి) లియోపాల్డ్–II డి) కొలంబస్

6. కాంగో సార్వభౌముడని బిరుదు కలవాడు

ఎ) లివింగ్ స్టన్ బి) లియోపాల్డ్–II సి) కామెరూన్ డి కొలంబస్

7. బోయెర్స్ అనగా

ఎ) డచ్చివారు బి) ఆంగ్లేయులు సి) ఫ్రెంచివారు డి) బ్రిటీషు వారు

8. ఔట్ లాండర్స్ నాయకుడు

ఎ) బిస్మార్క్ బి) కామెరూన్ సి) సిసిల్ రోడ్స్ డి) లియోపాల్డ్–II

9. భారతదేశానికి వచ్చిన ప్రథమ యూరోపియన్లు

ఎ) బ్రిటిష్ వారు బి) డచ్చివారు సి) ఫ్రెంచివారు డి) పోర్చుగీసు వారు

10. ఇండోనేషియాని వలస రాజ్యంగా చేసుకున్నవారు

ఎ) ఫ్రెంచివారు బి) ఆంగ్లేయులు సి) పోర్చుగీసువారు డి) డచ్చివారు

11. ఇండోనేషియా మీద తుది నియంత్రణ సాధించిన వారు

ఎ) ఫ్రెంచి బి) డచ్చి సి) ఆంగ్లేయులు డి) పోర్చుగీసు వారు

12. బక్సార్ యుద్ధం జరిగిన సం॥

ఎ) 1789 బి) 1764 సి) 1757 డి) 1767

13. ప్లాసీ యుద్ధం జరిగిన సం॥

ఎ) 1757 బి) 1764 సి) 1789 డి)1857

14. ట్రాన్స్‌వాల్‌ను ఆంగ్లేయులు జయించిన సంవత్సరం

ఎ) 1815 బి) 1881 సి) 1896 డి) 1879

15. కాంగోను ఆవిష్కరించినది

ఎ) లియెపాల్డ్–ఐఐ బి) కామెరూన్ సి) కొలంబస్ డి) బిస్మార్క్

జవాబులు

1. డి 2. ఎ 3. డి 4. ఎ 5. ఎ 6. బి 7. ఎ 8. సి 9. డి 10. డి 11. బి 12. బి 13. ఎ 14. డి 15. బి

ఖాళీలను పూరించండి

1. పెట్టుబడి దారీ విధానంలో అత్యున్నత దశ .....
2. సామ్రాజ్యవాదం పెట్టుబడి దారీ విధానానికి అత్యున్నత దశ అని పేర్కొంది .....
3. చీకటిఖండం అని పిలుస్తున్న ఖండం .....
4. కాంగోని ఆవిష్కరించింది .....
5. దక్షిణాఫ్రికాలో స్థిరపడ్డ డచ్చివారిని ..... అంటారు.
6. 16వ శతాబ్దంలో భారతదేశంలో వాణిజ్యంపై గత్తాధిపత్యం వహించిన యూరోపియన్ దేశం .....
7. సూయజ్ కాలువ వాటాను అమ్మేసిన ఈజిప్టు పాలకుడు .....
8. యూరోపియన్లని ఆకర్షించిన ఇండోనేషియా వనరులు .....
9. సుమిత్రా, జావా, బాలి మొదలైన దీవుల సముదాయం .....
10. సిలోన్ ప్రస్తుత నామం .....
11. రెండవ నల్లమందు యుద్ధంలో చైనా ఓడిపోయి ఇంగ్లాండ్‌తో ..... సంధి చేసుకుంది.
12. కాంగో సార్వ భౌముడు అనే బిరుదు ఉన్న వ్యక్తి .....
13. 1879లో స్టాన్లీని ఆఫ్రికాకు పంపిన రాజు .....
14. 1840లో ఆఫ్రికాను అన్వేషించిన స్కాటిష్ మిషనరీ .....
15. ఆఫ్రికా అన్వేషణకు సంబంధించిన సమస్యను చర్చించడానికి 1879లో అన్ని యూరప్ రాజ్యాలను సమావేశ పరచిన రాజు.....

16. ఇండోనేషియాపై తుది నియంత్రణ సాధించిన దేశం. .....
17. వెనుకబడిన ప్రజలకు నాగరికత నేర్పటం .....
18. ట్రాన్స్‌వాల్‌లో ఔట్ లాండర్స్ నాయకుడు .....
19. 1881లో దక్షిణాఫ్రికాలో ట్రాన్స్‌వాల్‌లో కనుగొన్న గనులు .....
20. సామ్రాజ్యవాదం ..... వల్ల ఏర్పడింది.

జవాబులు

1. సామ్రాజ్యవాదం 2. లెనిన్ 3. ఆఫ్రికా 4. కామెరూన్ 5. బొయర్స్ 6. పోర్చుగీసు వారు
7. ఇస్మాయిల్ షాషా8. సుగంధ ద్రవ్యాలు 9. ఇండోనేషియా 10. శ్రీలంక 11. టియాన్‌ట్సిన్
12. లియోపాల్డ్–II 13. లియోపాల్డ్–II 14. లివింగ్‌స్టన్ 15. లియోపాల్డ్–II 16. డచ్
17. శ్వేత జాతీయుల బాధ్యత 18. సిసిల్ రోడ్స్ 19. బంగారు గనులు 20. పారిశ్రామిక విప్లవం

జతపరచండి

1. ప్లాసీ యుద్ధం	( )	ఎ) ఆఫ్రికా అన్వేషణ
2. బక్సారు యుద్ధం	( )	బి) చైనా–ఇంగ్లాండు
3. రెండవ లియోపాల్డ్	( )	సి) 1757
4. లివింగ్‌స్టన్	( )	డి) బెల్జియం రాజు
5. నల్లమందు యుద్ధం	( )	ఇ) 1764

జవాబులు

1. సి 2. ఇ 3. డి 4. ఎ 5. బి

1. చీకటిఖండం	( )	ఎ) ఇండోనేషియా
2. ఇస్మాయిల్ పాషా	( )	బి) సిసిల్ రోడ్స్
3. డచ్చివారు	( )	సి) సూయజ్ కాలువ వాటా అమ్మిసిన వాడు
4. సుగంధ ద్రవ్యాలు	( )	డి) ఆఫ్రికా
5. ఔట్‌లాండర్స్	( )	ఇ) బోయెర్స్

జవాబులు

1. డి 2. సి 3. ఇ 4. ఎ 5. బి